

పర్వతగిరిలో ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి ఎర్రబెల్లి



ఓటు హక్కు వినియోగించుకున్న దాస్యం కుటుంబ సభ్యులు



గిర్మాజీపేట : ఓటు హక్కును వినియోగించుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని

# ఓటేసిన ప్రముఖులు

వరంగల్, హనుమకొండ జిల్లాల్లో గురువారం జరిగిన పోలింగ్‌లో ప్రముఖులు పాల్గొని తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఓటు వేసిన వారిలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బస్వరాజు సారయ్య తదితరులు ఉన్నారు.



నల్లబెల్లి : మండలకేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



గిర్మాజీపేట : ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య-లక్ష్మీ దంపతులు



పర్వతగిరి : మండల కేంద్రంలో ఓటు వేసిన యువతులతో ఎమ్మెల్యే అరూరి రమేశ్



పరకాల : పట్టణంలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దంపతులు



గిర్మాజీపేట : ఓటు హక్కును వినియోగించుకున్న శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్



గిర్మాజీపేట : ఓటు హక్కును వినియోగించుకున్న మేయర్ గుండు సుధారాణి కుటుంబసభ్యులు



హనుమకొండ టీచర్స్ కాలనీలో ఓటు హక్కు వినియోగించుకున్న కడియం శ్రీహరి కుటుంబ సభ్యులు



శాయంపేట : గోవిందపూర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి



దేవరుప్పులలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

## పాలకుర్తిలో గెలుపు నాదే

**మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

దేవరుప్పుల, నవంబర్ 30 : పాలకుర్తిలో మళ్లీ తానే గెలవబోతున్నానని, కాకుంటే అనుకున్నంత మెజారిటీ రాదని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని సర్పంచ్ రమాదేవి ఇంటి ఆవరణలో గురువారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడారు. పాలకుర్తి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, ఇంటింటికీ అందిన సంక్షేమ ఫలాలు తనకు భారీ మెజారిటీ ఇస్తాయని భావించినా, అందుకు తగ్గ మెజారిటీ రాదన్నారు. బీఆర్ఎస్‌లో ఉన్న కొందరు నాయకులు పార్టీ మారడంతో కొంత నష్టం జరిగిందని, ప్రజలు తన వెంట ఉండడంతోనే విజయం సాధిస్తున్నానని ఎర్రబెల్లి తెలిపారు. రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. పాలకుర్తి నియోజక వర్గ అభివృద్ధితోపాటు తనను నమ్ముకున్న కార్యకర్తలకు సేవ చేసేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానన్నారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలకు ఓటర్లు కొందరు అటువైపు మొగ్గు చూపడంతో మెజారిటీ తగ్గుతుందన్నారు.



నడికూడ : వరికోల్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి